# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 349 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.22.04.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## మంగళవారం రోజే తెలంగాణ ఇంటర్ ఫలితాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21**

మంగళవారంమధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన : రిటైర్డు పోలీస్ అధికారి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని 60 ఏళ్ల రిటైర్డు పోలీసు అధికారి సుబ్రహ్మణ్యంరెడ్డి హైకోర్టుకు చెప్పారు. ఏ కేసు నమోదు చేశారో చెప్పకుండా తిరుపతి నుంచి బలవంతంగా విజయవాడ తీసుకొచ్చారన్నారు. దర్యాప్తు పేరుతో పోలీసులు అనుచితంగా వ్యవహరించారని, కేన్సర్‌తో బాధపడుతున్న తన భార్యకు కనీసం మందులు కొనే సమయం కూడా పోలీసులు ఇవ్వలేదని చెప్పారు. అనారోగ్యం కారణంగా రైలులో వస్తానని చెప్పినా తనతో పోలీసులను పంపి విజయవాడ తీసుకొచ్చారని చెప్పారు. ఈ వివరాల తర్వాత హైకోర్టు, సిట్ దర్యాప్తు అధికారే కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాలంది. దర్యాప్తు అధికారి శ్రీహరిబాబును సుమోటోగా ప్రతివాదిగా చేర్చింది. సుబ్రహ్మణ్యంరెడ్డి ఏ కేసులోనూ నిందితుడు కానప్పుడు ఆయన విషయంలో ఎందుకు పోలీసులు దారుణంగా వ్యహరించారని ప్రశ్నించింది. సుబ్రహ్మణ్యంరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయాలంటే దర్యాప్తు అధికారే తిరుపతికి వెళ్లి ఆయన ఇంట్లోనే రికార్డు చేయాలంది.

## మార్పుకు కారకులైనవారు దేశంలో మార్పు తీసుకురావడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటారు.జాతీయ పౌర సేవా దినోత్సవం (సివిల్ సర్వీస్ డే) సందర్భంగా పౌర సేవకులందరికీ శుభాకాంక్షలు. డాక్టర్ ధనసరి సీతక్క




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21**

(పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

## పోప్ ఫ్రాన్సిస్ మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం.

క్యాథలిక్ సమాజానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాని మోదీ.
పోప్‌ను కలిసిన ఫొటోలు ట్వీట్ చేసి స్మరించుకున్న ప్రధాని మోదీ.
మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి పోప్ ఫ్రాన్సిస్ ప్రతీక.



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21**

క్రీస్తు ఆదర్శాల సాకారానికి పోప్ ఫ్రాన్సిస్ కృషిచేశారుభారత ప్రజల పట్ల పోప్ చూపిన ఆదరాభిమానాలు మరవలేం ప్రధాని మోదీ

## హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీని గెలవాలి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21**

ఈనెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. నగరం ప్రశాంతంగా ఉండాలంటే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లకు కేంద్ర నిధులు అందుతున్నాయని... కేంద్ర నిధులతోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్ఐఎమ్ పార్టీకి ఓటు వేస్తే, మన వేలితో మన కంట్లో పొడుచుకున్నట్లు అవుతుందన్నారు.

## పెట్టుబడులే లక్ష్యంగా కితా క్యూషూ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి, బిజీ బిజీ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21**

జపాన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం.. కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. నగర మేయర్ కజుహిసా టకేచీని తెలంగాణ బృందం కలిసింది. ఈ సందర్భంగా అక్కడి సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న నగరమే ఈ కితాక్యూషూ. అక్కడి గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. కానీ ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. ఆ నగరం అంతగా ఎలా అభివృద్ధి చెందింది. ఎలాంటి ప్రణాళికలు అమలుచేశారనే వివరాలను తెలంగాణ బృందం తెలుకుంది. మురసాకి రివర్ మ్యూజి యంతోపాటు ఎన్విరాన్ మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌నూ సందర్శిం చింది రేవంత్ టీమ్.తెలం గాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగేసింది. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తోపాటు పలు రంగాల్లో జపాన్ సహకారం విస్తరించనుంది. ఈ ఒప్పం దాలతో ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, టూరిజంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. టోక్యో చేరిన తొలి రోజే జపాన్ పారిశ్రామిక దిగ్గజం మారుబెనీ కార్పొరేషన్‌తో భారీ ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్ సిటీలోని 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఈ సంస్థ అభివృద్ధి చేయ నుంది. ప్రారంభ దశలోనే వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ పార్క్ ద్వారా మరిన్ని జపాన్, మల్టీనేషనల్ కంపెనీలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా 5 వేల కోట్లకుపైగా పెట్టుబడులు.. 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించబడే అవకాశం ఉందని ప్రభుత్వం చెప్తోంది. టోక్యోలోని సోనీ



ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. అనుబంధ సంస్థ అయిన క్రంచిరోల్ టాప్ ఎగ్జిక్యూటి వ్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాల్లో హైదరాబాద్‌ను హబ్‌గా అభివృద్ధి చేయా లని సీఎం ప్రతిపాదించారు. అలాగే, టోక్యోలోని జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మెట్రో ఫేజ్-2, మూసీ పునరు జ్జీవన ప్రాజెక్ట్, రీజనల్ రింగ్ రోడ్డు లాంటి మెగా ప్రాజెక్టులకు రూ.11వేల 693 కోట్ల విదేశీ రుణం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని టోక్యో తరహాలో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయ ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులు జపాన్‌లో పర్యటించనుంద తెలంగాణ బృందం. రూ. 50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా జపాన్‌లో పర్యటి స్తున్న రేవంత్ టీమ్.. లక్ష్యాన్ని సాధిస్తుందా?లేదా..? చూడాలి మరి..!

## అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు అరుదైన గౌరవం

**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్21**

సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సోమవారం అరుదైన పురస్కారం అందుకున్నారు. జాతీయస్థాయిలో అత్యు న్నత గౌరవం దక్కింది. సోమవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నార్నూర్ మండలానికి జాతీయస్థాయి ఆస్పిరేషనల్ పురస్కారాన్ని కలెక్టర్ రాజార్షి షాకు అందజేశారు. బ్లాక్ ఆస్పిరేషన్ ప్రోగ్రాంలో భాగంగా దేశంలోని మారుమూల ప్రాంతాలైన 426 బ్లాక్ లను ఎంపిక చేయగా, వాటిలో టాప్ -5 లో నార్నూర్ మండలం ఉన్నత స్కోరును సాధించింది. పరిపాలన విభాగంలో అద్భుత ప్రగతి సూచికలకు అనుగుణంగా ప్రతి ఏటా అత్యున్నత పురస్కారాన్ని కేంద్రం అందిస్తోంది. ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారం'- 2024 కింద తెలుగు రాష్ట్రాల నుండి ఆదిలాబాద్ కలెక్టర్ అరుదైన అవార్డును అందుకోవడం విశేషం. పాలన అంశాల్లో నార్నూర్ అద్భుతమైన ప్రగతి..! ప్రగతిశీల బ్లాక్ ప్రోగ్రాం కింద కిందటేడాది దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నవంబర్ 26 బ్లాక్ లను కేంద్రం ఎంపిక చేసింది. కేంద్ర రాష్ట్రాల నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను ఈ మండలానికి వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వేగిర పరిచారు. క్షేత్రస్థాయిలో మారుమూల గిరిజన గ్రామాలను



కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలుపరిచారు. జాతీయస్థాయి ప్రగతి సూచికల్లో ఐదవ స్థానాన్ని, తెలుగు రాష్ట్రాల్లో నార్నూర్ మండలం ఆస్పిరేషనల్ అవార్డు కింద మొదటి స్థానంతో గౌరవం దక్కించుకొని అరుదైన అవార్డును సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల న్యాయమూర్తులు బదిలీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఏప్రిల్ 21 తెలుగు రాష్ట్రాల ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తు లను బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. ఇందులో కర్ణాటక హైకోర్టుకు చెందిన నలుగురు న్యాయమూర్తులు ఉన్నారు. తెలంగాణకు చెందిన ఇద్దరు, ఆంధ్రప్రదేశ్?కు చెందిన ఒకరు ఉన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆమోదించింది. ఏప్రిల్ 15 నుంచి 19 వరకు జరిగిన కొలీజియం సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హేమంత్ చందన్?గౌడర్ కర్ణాటక హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ కోరగా కొలీజియం ఆమోదం తెలిపింది. మరో న్యాయమూర్తి జస్టిస్ కృష్ణన్? నటరాజన్ కేరళ హైకోర్టుకు కోరగా ఓకే చెప్పింది.




జస్టిస్ నెరనహల్లి శ్రీనివాస్ సంజయ్ గౌడను గుజరాత్ హైకోర్టుకు, జస్టిస్ దీక్షిత్ కృష్ణ శ్రీపాద్?ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేసింది. వీరితో పాటు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పెరుగు శ్రీ సుధను కర్ణాటకకు, జస్టిస్ కాసోజు సురేందర్?ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కుంభ జడల మన్మధరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది.

## హైదరాబాద్‌లో ఈ-సిగరెట్లను అమ్ముతున్న ముఠా అరెస్టు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ : ఈ-సిగరెట్లు, వేప్స్ విక్రయిస్తున్న ముఠాను టీజీన్యాబ్, పోలీసులు అరెస్టు చేశారు. విద్యా సంస్థల వద్ద డ్రగ్స్‌ను విక్రయిస్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిన్నారులు, యువతే లక్ష్యంగా ఈ ముఠా ఈ-సిగరెట్లను అమ్ముతోంది. ఎస్ఐడీ వాట్సప్ గ్రూప్ ద్వారా 500 మందికిపైగా మత్తు పదార్థాలను విక్రయించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. నిందితులను నాంపల్లికి చెందిన సోదరులుగా గుర్తించారు. వీరికి అమిత్ (ఢిల్లీ), వసీం (ముంబయి) సరఫరాదారులుగా ఉన్నారు. ముఠా వద్ద రూ.25 లక్షల విలువైన మత్తు పదార్థాలు, 225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు స్వాధీనం చేసుకున్నారు.

# రిసోర్స్ పర్సన్ల కొరకు దరఖాస్తు చేసుకోండి



ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల స్ధాయిలో మండల మరియు జిల్లాస్ధాయిలో రిసోర్స్ పర్సన్స్ గా పనిచేయడానికి ఆసక్తిగల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్.ఎం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీత నమూనాలో ఆసక్తిగల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ నెల 24వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖ అధికారికి తమ దరఖాస్తులు సమర్పించవలసిందిగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక కమిటీ రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తుందని అన్నారు.

# తెలంగాణ ప్రసవం కోసమని వెళ్తే గర్భిణి ప్రాణమే పోయింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

మహబూబ్ నగర్ జడ్చర్లలో విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ లో నరేందర్, రేణుక (24) నివాసం ఉంటున్నారు. రేణుక గర్భవతి కావడంతో తొలి కాన్పు కోసం జడ్చర్లలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. రాత్రివేళ రేణుకకు ఫిట్స్ రావడంతో వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. మార్గమధ్యంలో మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రి నిర్లక్ష్యంతోనే తన భార్య చనిపోయిందని భర్త ఆరోపించాడు. రేణుకకు ఎప్పుడూ ఫిట్స్ రాలేదన్నారు.

# జార్ఖండ్‌లో భారీ ఎన్ కౌంటర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

జార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పోలీసుల కాల్పుల్లో ఆరుగులు మావో యిస్టులు మృతి చెందారు. భద్రతాబలగాలు, మావోయి స్టుల మధ్య కాల్పులు కొన సాగుతున్నాయి. ఘటనా స్థలంలో పోలీసులు భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఈరోజు ఉదయం 5.30 గంటల ప్రాంతంలో. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మవోయి స్టులు ఎదురుపడటంతో కాల్పులు జరిపినట్లు తెలిపారు. బొకారో జిల్లాలో సి ఆర్ పి ఎఫ్ కోబ్రా కమాండోలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు నక్సలైట్లు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. లాల్పానియా ప్రాంతంలోని లుగు హిల్స్ ప్రాంతంలో ఈ కాల్పులు జరిగాయి. 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ కోబ్రా, దళాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీస్ అధికార వర్గాలు తెలిపాయి.

# భద్రాద్రి జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత




నివాస్ న్యూస్ కొత్తగూడెం

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై సోమవారం కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె..బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మద్యం మత్తులో హత్య



జనగామ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

కొడకండ్ల మండలం రేగుల తండా గ్రామంలో గూగులోతు శ్రీను 48 గూగులోతు జైత్రరాం 42 మద్య ఇంటి కాలి స్థలం విషయంలో గొడవ జరగగా మత్తులో క్షణికావేశంలో గుగులోత్ జైత్రరాం రాత్రి 10:30 కు చాతిపై బలమైన గాయం చేయడంతో గూగులోతు శ్రీను అక్కడికక్కడే మృతి సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ చింత రాజు గూగులోతు జైత్రరాం అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైస్కూల్ పి టి మాస్టర్ పదవి విరమణ శుభాకాంక్షలు



గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి హై స్కూల్ పి టీ మాస్టర్ అయినటువంటి ఎం మున్నాజి మాస్టారు పదవీ విరమణ చేశారు హైస్కూల్లో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాల్గొని మాస్టర్ గారికి సాల్వతో సత్కరించి మరియు పూల బొకే అందించారు అభినందనలు తెలిపారు వారు మాట్లాడుతూ పిటి మాస్టర్ గా కణితి హై స్కూల్లో సుమారుగా 12 సంవత్సరాలు జాయిన్ అయిన తర్వాత స్కూలుకు మంచి పేరు తీసుకొచ్చారని అలాగే స్కూల్లో పిల్లలను మంచి స్థాయికి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి వందలాది మంది విద్యార్థులను తీసుకు వెళ్లిన ఘనత మాస్టర్ కి అని అలాగే కణితి హై స్కూల్ పేరును రాష్ట్ర స్థాయికి జిల్లా స్థాయికి తీసుకెళ్లిన ఘనత వీటి మాస్టర్ మున్నాజు గారికి చెల్లిందని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ముద్దపు దామోదర్, దుగపు దానప్పలు, ప్రగడ వేణుబాబు, బోండా గోవిందరాజులు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# 65వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యవర్గం



గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

తెలుగుదేశం పార్టీ రాష్ట్రఅధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలమేరకు అధ్యక్షులు రట్టి వాసు, బైపల్లి గాంధీ అధ్యక్షతన గాజువాక 65వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యవర్గం ఆధ్వర్యంలో ముందుగా బీసీ రోడ్డు వద్దనున్న స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి వార్డ్ నాయకులు పూలమాలలు వేసి. క్లస్టర్ ఇంచార్జ్ అంగ కృష్ణ గాజువాక బీసీ సెల్ కార్యదర్శి పోతున్న వెంకటేశ్వరరావు . గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షులు సరగడం సుజాత విశాఖ పార్లమెంటరీ మహిళా అధికారి ప్రతినిధి సమిడి ఉమా పూలమాలలు వేసి అనంతరం నారా చంద్రబాబు నాయుడు అనంతరం కేక్ కట్ చేసి పేదవారికి పండ్లు తీపి మిఠాయిలు పంచి జన్మదిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోని నడిపించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని అది చంద్రబాబు నాయుడు కే సాధ్యమని నిరుపేదల కొరకు కార్యక్రమాన్ని కారం చుట్టారని తెలిపారు బైపిల్లి గాంధీ మాట్లాడుతూ ఆ దేవుడు ఆశీస్సులు మా కార్యకర్తల ఆయుస్సుతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చంద్రబాబు నాయుడు జీవించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంగకృష్ణ. దాట్ల శ్రీనివాసరాజు. సింగంపల్లి దేముడు. కంచిపాటి అప్పలరాజు. రట్టి సంతోష్. దార విజయ్. విల్లా శివ.కొట్టిన కాశీ విశ్వనాథం. విశాఖ జిల్లా అధికార మహిళా ప్రతినిధి సమ్మిడి ఉమ. కొట్టిన శ్రీలక్ష్మి రట్టి జయమ్మ. . బోసర శాంతి. కొత్తకోట ఉష. మలైట్టి లక్ష్మి. నాయకులు వార్డు నాయకులు అశోక్ నగర్ కమిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రారెత్తిస్తున్న ఎండలు

నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండలతో పాటు పెద్ద ఎత్తున వీస్తున్న వడగాడ్పులతో ప్రజానీకం తల్లడిల్లుతోంది. తిరుపతి రూరల్‌లో సోమవరం 42.1 డిగ్రీల సెల్షియస్, అన్నమయ్య జిల్ల కంబాలకుంట, విజయనగరంలో 41.5డిగ్రీలు, నెల్లూరు జిల్లా దగదర్తిలో 41.4డిగ్రీలు, ఏలూరు జిల్లా దెందులూరులో 41.3డిగ్రీలు, నంద్యాల జిల్లా గోనవరం, పల్నాడు జిల్లా రావిపాడులో 41.1 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు మరికొద్ది రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా నేడు (మంగళవారం) 28 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, మరో 21 మండలాల్లోనూ వడగాడ్పులు వీస్తాయని ఆ సంస్థ తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# కన్నబిడ్డలను చంపుకుంటున్న తల్లులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21



గత వారం ఇద్దరు కొడుకులను కొడవలితో తల్లి నరికి చంపిన ఘటన మరువకముందే మరో విషాదం నాలుగేళ్ల కూతురుకి కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు తాగించి.. తాను కూడా తాగిన తల్లి చిన్నారి మృతి.ప్రాణాపాయం నుండి బైటపడ్డ తల్లి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, హరితా ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న దంపతులు నంబూరి సాంబశివరావు, పావని. వీరికి ఏకైక సంతానం నాలుగేళ్ల కూతురు జెశ్విక ఉంది.. అయితే కొన్నేళ్లుగా నరాలకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న తల్లి పావని కూల్ డ్రింక్లో ఎలుకల మందు కలుపుకొని తాగి కూతురు జెశ్వికకు కూడా తాగించింది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగిగా పనిచేస్తున్న సాంబశివరావుకు విషయం తెలియకపోవడంతో రోజు మాదిరిగానే భోజనం నిద్రపోయారు. ఆరోజు రాత్రి ఇద్దరూ పలుమార్లు వాంతులు చేసుకోగా.. మరుసటి రోజు ఉదయం కూడా వాంతులు అవుతుండటంతో భర్తకు అసలు విషయం చెప్పిన పావని.. దీంతో వెంటనే వారిని కూకట్‌పల్లిలోని ఓ ఆస్పత్రికి తీసుకు వెళ్లిన సాంబశివరావు జెశ్విక పరిస్థితి విషమించడంతో రెయిన్‌బో ఆస్పత్రికి తరలింపు.. అయితే పరిస్థితి మరింత విషమించడంతో మ

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం

రాంచంద్రాపురం: ఏప్రిల్ 21 (నివాస్ న్యూస్ ప్రతినిధి)



రాంచంద్రాపురం మండల కేంద్రంలోని రాంచంద్రారెడ్డి నగర్ లోని శ్రీ స్నేహ బియచ్ఇయల్ లేక్ వ్యూ రెసిడెన్సిని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు శ్రీ స్నేహ బియచ్ఇయల్ లేక్ వ్యూ రెసిడిన్సి నిర్వహణ కమిటీల సభ్యుల కోరిక మేరకు ఈ రోజు సందర్శించినారు. ఈ సందర్భముగా మెదక్ పార్లమెంటు సభ్యులుగా అఖండమైన విజయం సాధించిన అనంతరం తొలిసారిగా ఈ రోజుశ్రీ స్నేహ బియచ్ఇయల్ లేక్ వ్యూ రెసిడెన్సిని సందర్శించిన మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు నివాసితులు ఘన స్వాగతం పలికారు, గణపతి పూజ అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీ స్నేహ బియచ్ఇయల్ లేక్ వ్యూ రెసిడెన్సిలోని నివాసితులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను నివాసితులు ఆయనకు వివరించినారు. అక్యూపెన్సి సర్టిఫికెట్ రాక మంజీర నీరు అందడం లేదని, స్వచ్ఛమైన త్రాగు నీరు లేక నివాసితులు పలు రకాల ఆరోగ్య సమస్యల ఎదుర్కొంటున్నారని, వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో సంప్రదించి ఓసి ఇప్పించుటకు,తద్వార తమ నివాసంలోని నివాసితులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని వారు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేసారు. దీనిపై స్పందించిన మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన రావు మాట్లాడుతు తప్పకుండ మీ సమస్యల పరిష్కారం కోసం నేను కృషిచేస్తానని హామి యిచ్చారు. వెంటనే సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ చేసి సమస్యల వివరించినారు. జియచ్ఎంసి కార్యాలయానికి రేపు వెళ్లి ఆ అధికారిని కావాల్సినదిగా నిర్వహణ కమిటీల సభ్యులను కోరారు. తనపై ఇంత అభిమానం చూపి, అఖండ స్వాగతం పలికి,తనకు ఘన సన్మానం చేసిన నివాసితులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తప్పకుండ సమస్యల పరిష్కారం అయ్యేవరకు మీకు నేను అండగా ఉంటానని యంపి నివాసితులకు హామి యిచ్చారు. ఈ కార్యక్రమాలలో భోగయ్య, గుండం మోహన్ రెడ్డి, బాలమనోహర్,రామకృష్ణ, గుప్త, సజీవ్ నాయర్,మధుసూదన రెడ్డి,రామకృష్ణ రెడ్డి,ఆనంద రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస రావు,సంజీవ్ ,రంజిత్,కృష్ణారావు,మహేశ్వర రెడ్డి,,జ్ఞానేశ్వరి,కల్పన,లక్ష్మీ, బల్వంత రెడ్డి,రాజశేఖర రెడ్డి ,ఉపేందర్ రెడ్డి,,లక్ష్మీనారాయణ, నారాయణ రెడ్డి,అశోక్ రెడ్డి,ఖాసీం షరీఫ్,రాంచంద్రా రెడ్డి, స్నేహ లేక్ వ్యూ నివాసితులు,నిర్వహణ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ కు చేరుకున్న అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ దంపతులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ఢిల్లీకి చేరుకున్నారు. నాలుగు రోజుల భారత్ పర్యటన కోసం సోమవారం ఉదయం పాలం ఎయిర్ బేస్‌కు చేరుకున్నారు. అక్కడ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఘన స్వాగతం పలికారు. అమెరికా రెండవ మహిళా హోదాలో ఉషా వాన్స్ తొలిసారి స్వదేశానికి వచ్చారు. ఉషా వాన్స్ తెలుగమ్మాయి. ఉషా చిలుకూరి పూర్వీకుల స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు. ఉషా చిలుకూరి తన ముగ్గురు పిల్లలతో భారత్‌కు వచ్చారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబం నేటి నుంచి నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ దేశాల సుంకాలు పెంచేసిన తరుణంలో జేడీ వాన్స్ భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం ఢిల్లీలో ప్రధాని మోడీతో జేడీ వాన్స్ భేటీకానున్నారు. ఈ సందర్భంగా సుంకాలపై ఇరువురు చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రాంతీయ భద్రతతో పాటు పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా జేడీ వాన్స్ దంపతులకు ప్రధాని మోడీ ప్రత్యేక విందు ఇవ్వను న్నారు. జేడీ వాన్స్ వెంట అమెరికా రక్షణ, విదేశాంగ శాఖలకు చెందిన ఐదుగురు అధికారులు భారత్‌కు వస్తున్నారు. ఇక సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ దంపతులకు లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో ప్రధాని మోడీ స్వాగతం పలుకుతారు. అనంతరం ఇరువురు నేతలు అధికారిక చర్చల్లో పాల్గొంటారు. భేటీ అనంతరం ప్రధాని విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులతో పాటు అమెరికా అధికారులు హాజరు కానున్నారు. ఇక మంగళవారం రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో వాన్స్ ప్రసంగించనున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ దంపతులు, పిల్లలు ఆగ్రాకు వెళ్తారు. తాజ్ మహల్ తర్వాత జయపురకు వెళ్తారు. 24వ తేదీన జయపుర నుంచి బయలుదేరి అమెరికా వెళ్తారు. ఇక జేడీ వాన్స్ రాక సందర్భంగా ఢిల్లీలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు.

# ఆదివాసి నవనిర్మాణ సేన ఏ ఎన్ఎస్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో ధర్నా కార్యక్రమం





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

షెడ్యూల్ ఏరియాలో గ్రామసభలకే అత్యున్నత అధికారం అంటున్న ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి జెసి చైర్మన్ పాపారావు పేసా ఎల్.టి.ఆర్ చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వం నూతన ఇసు క విధానంతో ఆదివాసులకు అన్యాయం జరుగ నుంది షెడ్యూల్ ఏరియా లో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే సమతా జడ్జిమెంట్ నీ ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పెస గ్రామ సభలదే అంతిమ నిర్ణయం మద్దతు తెలిపిన ఎం.ఆర్.పి ఎస్ జేఏసీ చైర్మన్ సాకపోయిన పాపారావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అశ్విత్వం పైన అభివృద్ధి పునాదులు వేస్తున్నారని.ఆగ్ర హం వ్యక్తం చేశారు లక్షల కోట్ల విలువైన సంపద కాళ్ళ కింద ఉన్న ఆదివాసులు ఎప్పటికీ పేదవాలే అన్నారు. నవనిర్మాణ సేన చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణమ్మతో తెలిపారు ఎం ఆర్ పి.ఎస్ రాష్ట్ర జాతీయ నాయకులు మేడి రమణ నందూరి నరసింహ, దళిత బహుజన విద్యార్థి సంఘం నాయకులు నవీన్ రాజు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు. సంపూర్ణ మద్దతు తెలిపారు. దేశంలో అత్యంత అన్యాయాన్ని గురి అయ్యేది ఆదివాసులు మాత్రమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముర్రం రాజేష్ .కుంజ మహేష్ మొరం రామలక్ష్మి, వాసం రజిని. సుభద్ర జ్యోతి. కుమారి పద్మ. చిలకమ్మ ఏజెన్సీ మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్ భిక్షాటన



వరంగల్, నివాస్ న్యూస్ఏప్రిల్ 21

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బిక్షాటన చేసిన మాజీ సర్పంచ్ ఆస్తులు అమ్మి పనులు చేయిస్తే, చేయించిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని ఆగ్రహం


## కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేసిన హైకోర్టు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

మూసీ ప్రక్షాళణ పేరుతో రేవంత్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కేసు గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఇరువైపుల వాదనలు విని తీర్పు వెలువరించిన జస్టిస్ కె.లక్ష్మణ్

## పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న పోప్ వాటికన్ సిటీలో కన్నుమూసిన పోప్ ఫ్రాన్సిస్ నిన్న ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న పోప్ ఫ్రాన్సిస్.

## ఏపీలో మెగా డీఎస్సీ మరో కీలక అప్డేట్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

ఏపీలో 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. కొత్త సిలబస్ ప్రకారం విద్యాశాఖ పరీక్షలు నిర్వహించనుంది. 3వ తరగతి నుంచి పదో తరగతి స్థాయిలోనే ఆబ్జెక్టివ్ విధానంలో 160 ప్రశ్నలు ఉంటాయి. నెగిటివ్ మార్కింగ్ ఉండదు. డీఎస్సీకి 80 శాతం, టెట్ కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. పూర్తి వివరాలకు https://apdsc.apcfss.in/ వెబ్సైట్పై క్లిక్ చేయండి.


## యు జి సి నెట్ 2025 నోటిఫికేషన్ రిలీజ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

యు జి సి నెట్ 2025 నోటిఫికేషన్ వెలువడింది. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీలు, కళాశాలల్లో పీహెచ్, జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ ( జె ఆర్ ఎఫ్)ప్రవేశాలకు 2025 సంవత్సరానికిగానూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 85 సబ్జెక్టులకుగానూ ఈ టెస్టు జరుగుతాయి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. వెబ్సైట్: https:// ugcnet.nta.ac.in

## రేపు ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

పలువురు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం చంద్రబాబు రేపు ఉదయం 10.30కి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్?తో సమావేశం మధ్యాహ్నం 12.30కి కేంద్రమంత్రి అర్జున్ రాయ్ మేఘ్వాల్?తో భేటీ మధ్యహ్నం 2 గంటలకు అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఎంపికపై చర్చ రాజ్యసభ స్థానానికి ఇప్పటికే విడుదలైన షెడ్యూల్ ఈనెల 29తో ముగియనున్న నామినేషన్ దాఖలు గడవు

## ఎల్లుండి పదో తరగతి పరీక్షల ఫలితాలు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

పదో తరగతి ఫలితాలను విడుదల చేయనున్న మంత్రి నారా లోకేష్.

## డీజీపీ అంజని కుమార్ హెూం మంత్రి అనిత భేటీ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి అనిత వంగలపూడిను కలిసిన సీనియర్ ఐపీఎస్ అధికారి అంజని కుమార్ . జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో భేటీ. ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌గా నియామకమైన నేపథ్యంలో జైళ్ల శాఖ పనితీరు, అభివృద్ధిపై చర్చ.

## తిరుమలలో యాత్రికుల రద్ది

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. స్వామి దర్శనం కోసం 7 కంపార్ట్ మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. టైమ్ స్లాట్ (ఈ) దర్శనానికి సుమారు 4 గంటలు పడుతోంది. దర్శన టికెట్లు లేని యాత్రికులకు 12 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారికి 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి వరకు 82,746 మంది స్వామిని దర్శించుకున్నారు. 25,078 మంది తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.85 కోట్లు సమర్పించారు.

## ఆదివాసి నవనిర్మాణ సేన ఏ ఎన్ఎస్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో ధర్నా కార్యక్రమం





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

షెడ్యూల్ ఏరియాలో గ్రామసభలకే అత్యున్నత అధికారం అంటున్న ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి జెసి చైర్మన్ పాపారావు పేసా ఎల్.టి.ఆర్ చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వం నూతన ఇసు క విధానంతో ఆదివాసులకు అన్యాయం జరుగ నుంది షెడ్యూల్ ఏరియా లో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే సమతా జడ్జ్మెంట్ నీ ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పెస గ్రామ సభలదే అంతిమ నిర్ణయం మద్దతు తెలిపిన ఎం.ఆర్.పి ఎస్ జేఏసీ చైర్మన్ సాకపోయిన పాపారావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అశ్విత్వం పైన అభివృద్ధి పునాదులు వేస్తున్నారని.ఆగ్ర హం వ్యక్తం చేశారు లక్షల కోట్ల విలువైన సంపద కాళ్ళ కింద ఉన్న ఆదివాసులు ఎప్పటికీ పేదవాలే అన్నారు. నవనిర్మాణ సేన చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణమ్మతో తెలిపారు ఎం ఆర్ పి.ఎస్ రాష్ట్ర జాతీయ నాయకులు మేడి రమణ నందూరి నరసింహ, దళిత బహుజన విద్యార్థి సంఘం నాయకులు నవీన్ రాజు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు. సంపూర్ణ మద్దతు తెలిపారు. దేశంలో అత్యంత అన్యాయాన్ని గురి అయ్యేది ఆదివాసులు మాత్రమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముర్రం రాజేష్ .కుంజ మహేష్ మొరం రామలక్ష్మి, వాసం రజిని. సుభద్ర జ్యోతి. కుమారి పద్మ. చిలకమ్మ ఏజెన్సీ మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు

## రజకులకు అట్రాసిటీ చట్టం చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి



ఇబ్రహీంపట్నం : రజక వృత్తిదారులు, మహిళలపై దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ చట్టం చేయాలని, చెరువులు, గుంటలపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను జిఒ నెంబర్ 27 ప్రకారం భర్తీ చేసి రజక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం 7వ రాష్ట్ర మహాసభ తీర్మానించింది. సంఘం రాష్ట్ర మహాసభ సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు వెంకటేశ్వరరావు, స్వర్ణదేవి కల్యాణ మండపంలో జరిగింది. ఈ మహాసభకు 16 జిల్లాల నుంచి 180 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 14 జిల్లాల నుంచి 18 మంది చర్చల్లో పాల్గన్నారు. మహాసభలో మొత్తం 14 తీర్మానాలను ఆమోదించారు. రజకవృత్తిదారులకు నగరాల్లో ఆధునిక దోబీ ఘాట్లను ఏర్పాటు చేయాలని, జిఒ 26 ప్రకారం ప్రతి జిల్లాలో రజక సంక్షేమ కమిటీ ఏర్పాటు చేసి వృత్తిదారుల సమస్యల పరిష్కరించాలని, రజక కార్పొరేషన్ ద్వారా విధివిధానాలను నిర్ణయించి కనీసం రూ.1000 కోట్లను వృత్తిదారుల అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేయాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి రజక వృత్తిదారునికీ వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది. ఈ తీర్మానాల అమలుకు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించింది. మహాసభకు అధ్యక్షవర్గంగా సి.గురుశేఖర్, వల్లభాపురం వెంకటేశ్వరరావు, మడక రాజు, లింగాల నిర్మలమ్మ వ్యవహరించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య నివేదికను ప్రవేశపెట్టారు. మహాసభలో నేతలు మాట్లాడుతూ రజకులకు సామాజిక రక్షణ చట్టం చేస్తామని, బిసిలందరికీ రక్షణ కల్పిస్తామని టిడిపి కూటమి నాయకులు గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలైనా వీటిని అమలు చేయలేదని తెలిపారు. మహాసభలో కోనేటి రాజు, రేకుల గుంట అంకయ్య, మల్లేశ్వరం ఈశ్వరరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చెక్క వరకు వెంకటరెడ్డి మాట్లాడారు.

నూతన కమిటీ ఎన్నిక

సంఘం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సి.గురు శేఖర్, మన్నూరు భాస్కరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 36 మందితో నూతన కమిటీని, తొమ్మిది మందితో నూతన కార్యవర్గాన్ని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోనేటి రాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, లింగాల నిర్మలమ్మ, కోశాధికారిగా బజ్జ సుబ్బారావు, సహాయ కార్యదర్శులుగా రేకుల గుంట అంకయ్య, మడక రాజు, చెక్కవరపు వెంకటరెడ్డి ఎన్నికయ్యారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి



పెదనందిపాడు : భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. 'భారత రాజ్యాంగ పరిరక్షణ – మన కర్తవ్యం' అంశంపై స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సోమవారం సదస్సు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి.రమేష్‌బాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రధానంగా లౌకిక రాజ్యాంగమని, ఏ మతానికీ ప్రాధాన్యం ఉండదని అన్నారు. అయితే దీనికి విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి మతాలను రెచ్చగొడుతూ మైనార్టీలపై దాడులను ప్రోత్సాహిస్తోందని విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణ భారతదేశానికి అన్యాయం చేసే ప్రతిపాదనలను చేస్తోందని వివరించారు. గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాష్ట్రాలపై పెత్తనం చేస్తోందన్నారు. ఈ విధానాలను అందరూ వ్యతిరేకించాలని చెప్పారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం (గుంటూరు) మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపా చట్టం పేరుతో దేశభక్తులను అరెస్టు చేసి ఏళ్ల తరబడి జైళ్లలో ఉంచుతుందని చెప్పారు. రిజర్వేషన్లకు ప్రమాదం సంభవిస్తుందని, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రిజర్వేషన్లకు తిలోదకాలు ఇస్తోందని అన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయిని మక్కెన జవహర్‌రాణి ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.వెంకట శివరావు, జె.రామారావు, పి.భువనేశ్వరి, షేక్ షమీ, ఎం.లక్ష్మి, జ్యోతి కుమారి, జి.రమేష్, నూరుబాష సుభాని సాహెబ్, కె.వెంకట సుబ్బారావు, ఎన్.రాజేంద్ర, పి.సుధీర్, పున్నారావు, పి.హరిబాబు, కె.చందర్రావు, సుభాని, సరళ, జి.మోహన్‌రావు, పి.పోతురాజు పాల్గొన్నారు.

## అనధికార పెనాల్టీ తొలగించాలి



గాజువాక : నివాస్ న్యూస్ ప్రతినిధి తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌వాసుల నుంచి ఏటా అనధికారికంగా వసూలు చేస్తున్న పెనాల్టీని తక్షణమే రద్దు చేయాలని అపార్ట్‌మెంట్ నాయకులు కోరారు. సోమవారం సిపిఎం జోన్ కార్యదర్శి ఎం రాంబాబు ఆధ్వర్యంలో జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జివిఎంసి నిబంధనలకు అనుగుణంగానే తమ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్లు నిర్మించుకున్నామని, అయినా ఏటా రూ.3,500 నుంచి రూ.4వేల వరకు ఒక్కో ప్లాట్‌నుంచి అనాథరైజ్డ్ పెనాల్టీ కింద అదనంగా డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. దీనిపై పరిశీలన జరిపి,. తక్షణమే దీనిని రద్దు చేయాలని కోరారు.

# తెలంగాణ రూ.300 వందలకే ఇంటింటికీ ఇంటర్నెట్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

'భారత్ నెట్' ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో 30 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు 2025 చివరి నాటికి రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు రాష్ట్ర ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది. 12,751 గ్రామ పంచాయతీలను ఆప్టిక్ ఫైబర్ కేబుల్ తో అనుసంధానం చేయనుంది. ఈ మేరకు టి–ఫైబర్ పనులను త్వరగా పూర్తిచేసి, 2028 నాటికి రూ.500 కోట్ల ఆదాయం పొందాలని ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ భావిస్తోంది.

# ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 21

నాగోల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో సంఘటన రంగారెడ్డి జిల్లా: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది నాగోల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఆకుల దీపిక(38) హస్తినాపురం టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు భర్త రవికుమార్ పిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మీర్పేట్ పోలీసులు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

## చరిత్రాత్మక నిర్ణయం అని పెనుగొండ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మండా ప్రసాద్ హర్షం



నివాస్ న్యూస్ప్రతినిధిపశ్చిమగోదావరిజిల్లా:పెనుగొండ:ఏప్రిల్21 :ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగానిరుద్యోగులకు కానుకగా డీఎస్సీ నోటిఫికేషన్ ను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పెనుగొండ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మండా ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత చేసిన మొదటి 5 సంతకాల్లో డీఎస్సీ ఒకటి అన్నారు. ఈ విద్యా సంవత్సరానికి ముందుగానే డీఎస్సీ ఎ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రచరిత్రలో లక్ష ఎనభై వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినఘనతచంద్రబాబుకేదక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వన్ క్లాస్, వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేలా మంత్రి లోకేష్ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని మండా ప్రసాద్ తెలిపారు.

# పోలుదాసు రంగనాయకులుకు చంద్రన్న సేవారత్న పురస్కారం

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు పోలుదాసు రంగనాయకులు చంద్రన్న సేవా రత్న అవార్డును స్వీకరించారు. విజయవాడ గాంధీనగర్లోని కందుకూరి కళ్యాణమండపంలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకూ చంద్రన్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ అండ్ ఎస్ఐఎఫ్ఎఎ అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ నిర్వహణలో పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ వారి 44వ జాతీయస్థాయి నాటిక పోటీలు జరిగాయి.

# అవుట్ ఫ్లో స్లూయిజ్ లను పరిశీలించిన ఎమ్మెల్యే దేవ....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 21: అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక గ్రామంలో అధ్వాన్న స్థితి లో ఉన్న అవుట్ ఫ్లో స్లూయిజ్ లను నేడు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ అధికారులు స్థానికులతో కలసి పరిశీలించారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ గోదావరి పోటు సమయంలో ఉప్పు నీరు పంట పొలాల్లోకి చేరి పంటలు దెబ్బ తింటున్నాయని తెలిపి, వాటికి తలుపులు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవ ఇరిగేషన్ అధికారులతో సమస్య పై చర్చించారు. ఎన్ ఆర్ ఈ జి ఏ ఫండ్స్ నుండి ప్రత్యేక అనుమతితో పనులు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో మిగతా సమస్యలు రానున్న రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ, సర్పంచ్ రేపూరీ ఏసు రాజేశ్వరి, ఎన్డీఏ కూటమి నాయకులు, ఇరిగేషన్, హెడ్ వర్క్స్ డ్రైన్స్ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి తో సమస్యల పరిష్కారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## భూభారతికార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు




నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 ,(మణుగూరు) మణుగూరు మండలంలో భూభారతి అవగాహన కార్యక్రమం లోశాసనసభ్యులుపాయంవెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన భూభారతితో రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు రైతుల భూసమస్యలు పరిష్కారం 80 శాతం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని పరిష్కారం కావడానికి వీలుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం పేర్కొన్నారు భూభారతి సమావేశానికి డివిజనల్ రెవెన్యూ అధికారి దామోదర్ రావు ,అశ్వాపురం తాసిల్దార్ రెవెన్యూ అధికారుల సిబ్బంది వివిధ శాఖ అధికారులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంక్షోభంలో అవకాశం పేరే చంద్రబాబు నాయుడు.

## మాగులూరి భానుప్రకాష్



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి.. యాభై ఏళ్ళ రాజకీయ ప్రజా ప్రాతినిధ్యం. క్రమశిక్షణ, భాష, వ్యవహారిక తీరు. వ్యక్తిత్వంలో తెలుగు జాతినే ప్రభావితం చేసేంత శిఖర సమానులు నారా చంద్రబాబునాయుడు అని ప్రవాసాంధులు మాగులూరి భాను ప్రకాష్ అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చరిత్ర మరువని నిత్య కృషీవలుడు, సామాన్యుల కుటుంబాల విద్యార్థుల మేధస్సుకు సాంకేతికతను జోడించి, ప్రపంచ వేదికపై పట్టాభిషేకం చేసిన అసమాన నాయకుడు. కష్టపడి చదువుకొని, విద్యాధికుడిగా ఎదిగి, అవకాశాలను అందిపుచ్చుకొని ప్రతి సంక్షోభంలో ఒక అవకాశం ఉందన్న ఆశావాహుడు, స్ఫూర్తిప్రదాత. ఆయన గత పాలనలో చేసిన సంస్కరణల ఫలితంగా.. రెండు దశాబ్దాలుగా క్రితమే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ను సాంకేతిక రంగ రాజధానిగా నిలిపిన స్ఫూర్తి ఫలితమే, ప్రపంచ దేశాలలో అన్ని రంగాలలో తెలుగువారే ముందుండటం మీ దార్శనికతకు తార్కాణం, మీరు చేసిన కృషికి నిలువెత్తు నిదర్శనం అన్నారు.

# జిల్లా కలెక్టర్ మరియు కోవూరు ఎమ్మెల్యే రాక

కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు పంచాయతీ లోని ఐ సి డి ఎస్ కార్యాలయం నందు నిర్వహించబడును కోవూరు నియోజకవర్గస్థాయి అక్షరాస్య కార్యక్రమం నందు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కలిసి పాల్గొంటారు పై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోవూరు తెలుగుదేశం నాయకులు కోరుతున్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ అమలు చేయాలి : వ్య.కా.స ధర్నా




కడప:నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామీణ పేదల వలసలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వ్య.కా.స. ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పేదల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వేష్, వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రం విభజన ఏర్పడి 11 ఏళ్లు అయిందని తెలిపారు. అప్పటి నుంచి పరిపాలించిన టిడిపి, వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదలకు భూ పంపిణీ అమలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపి, టిడిపి, బిజెపి రాజకీయ పలుకుబడి కలిగిన వారు, ధనవంతులు, ఇతర జిల్లాలకు చెందిన వారు పెద్ద ఎత్తున జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని దొంగ పట్టాలు, పాసు పుస్తకాలు ఆన్లైన్లో బినామీ పేర్లతో లక్ష ఎకరాలు అనుభవిస్తున్నారన్నారు. ఆ భూములను స్వాధీనం చేసుకోవటంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం, స్థానిక రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఒక ఎకరం భూమి రద్దు చేయలేదని తెలిపారు. విద్యుత్ అధికారులు ప్రభుత్వ భూములలో పట్టాలు ఉన్నాయా లేవా చూడకుండా ఎక్కడపడితే అక్కడ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫారాలు పెద్ద ఎత్తున అమరుస్తున్నారని పేర్కొన్నారు. ఆ భూముల్లో విద్యుత్ కనెక్షన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పేదలు ఒక ఎకరం భూమి దున్నితే రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు వచ్చి ట్రాక్టర్లు, జెసిబిలను సీజ్ చేయటం, వేల రూపాయలు ఫైన్ వేసి కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. భూ కబ్జాదాలకు మాత్రం చుట్టం చుట్టంగా మారిందన్నారు. బద్వేల్, గోపవరం, పోరుమామిళ్ల, మైదుకూరు పట్టణాలలో ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉన్నవారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో చెట్టు కింద నివాసం ఉన్నా ఓటు హక్కు, ఇల్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉందని, రెవెన్యూ అధికారులు ఏళ్ల తరబడి నివాసం ఉన్న ఇళ్లకు పట్టాలి ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పట్టాలు ఇవ్వకపోవడంతో పాటు జెసిబిలను తీసుకొచ్చి ఇల్లు కూలుస్తామని బెదిరించడం, కేసులు నమోదు చేయటం పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలు అందరికీ 12 వారాల నుంచి డబ్బులు చెల్లించకుండా బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. చట్టంలో ప్రతి శనివారం డబ్బులు చెల్లించాలని ఉన్నా, 15 రోజులు చెల్లించకపోతే వడ్డీతో సహా చెల్లించాలని చట్టంలో ఉన్నా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వేరుస్తుందన్నారు. వల్లూరు, సింహాద్రిపురం, అట్లూరు మండలాలలో ఈ నెలలో ఉపాధి పనులు చేస్తూ పని ప్రదేశంలో కూలీలు చనిపోతే రూ.50 వేలు నష్టపరిహారం ఇస్తున్నారు దహన క్రియల కే సరిపడుతుందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల ప్రభుత్వ భూమి, ఉపాధి హామీ పథకంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. గతంలో సమ్మర్ అలవెన్స్ నూటికి 30శాతం అమలు చేసేవారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సమ్మర్ అలవెన్సులు పనిముట్లకు, మజ్జిగ నీళ్లకు అన్నిటికీ కోత విధించిందన్నారు. ప్రతి కూలి రోజుకు రూ.80 నష్టపోయారన్నారు. గ్రామీణ పేదల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. వలసలు నివారించాలంటే ఉపాధి హామీలో ఏడాదికి 200 రోజులు పనులు, నేటి ధరలు కనుగొనగా రూ.600 వేతనం చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ధర్నాకు ముందుగా మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, నరసయ్య, సురేష్ బాబు, అట్లూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు దుర్గమ్మ, రమణయ్య, చంద్ర, కాశి నాయన మండల అధ్యక్ష, కార్యదర్శిలు వరికుంట్ల బాబు, నరసింహులు, కిరణ్, మైదుకూరు మండలన నాయకులు గురువయ్య, బిబి హిమం హుస్సేన్, బ్రహ్మంగారి మఠం మండల నాయకులు సునీల్, బద్వేల్ రూరల్ వ్యవసాయ కార్మిక నాయకురాలు సరస్వతి, పుష్పమ్మ నారాయణ, గోపవరం మండలం మహిళా నాయకురాలు చంద్రమ్మ, ఇందిరమ్మ, జహీరా బి పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్లను దొంగిలించే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్




తణుకు రూరల్ (పశ్చిమ గోదావరి) నివాస్ న్యూస్ ప్రతినిధి రాత్రి పూట ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉంచిన మోటారు సైకిళ్లను అపహరించుకు పోతున్న ముగ్గురు అంతరాష్ట్ర ముఠా సభ్యులను సోమవారం తణుకు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణా రాష్ట్రంలోని జీడిమెట్ల, సూరారం, కూకట్పల్లి పోలీసు స్టేషన్లతోపాటు పశ్చిమ గోదావరి జిల్లా తణుకు రూరల్, పోడూరు, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగిని బైక్ చోరీల్లో మొత్తం 11 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం డీఎస్పీ డి. విశ్వనాథ్ , తణుకు రూరల్ సీఐ బి.కృష్ణకుమార్లు తణుకు రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం జీడిమెట్లకు చెందిన దాసరి మణిబాబు, తణుకు పాతవూరుకు చెందిన గుడాల లక్ష్మీనారాయణ అలియాస్ లక్కీ, తణుకు మండలం కొమరవరం గ్రామానికి చెందిన బంత రవితేజలు బృందంగా ఏర్పడి మోటారు సైకిళ్లను అపహరించుకుపోతున్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో తణుకు రూరల్ పోలీసు స్టేషన్లో నమోదైన మూడు బైక్ చోరీ కేసుల్లో విచారిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న లక్ష్మీనారాయణ, రవితేజలను అదుపులోకి తీసుకోవడంతో మొత్తం వ్యవహారం బట్టబయలైంది. కేవలం బుల్లెట్ వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్ల విలువ రూ.13.40 లక్షలు ఉంటుందని డీఎస్పీ విశ్వనాథ్ తెలిపారు. రాత్రి సమయాల్లో ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపించిన తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్, ఏఎస్సై పి.సంగీతరావు, హెడ్కానిస్టేబుల్ బి.శ్రీనివాస్, కానిస్టేబుళు ఎస్కే అన్వర్, రామాచారులను డిఎస్పి విశ్వనాథ్ అభినందించారు.

# జిఓ 3కి ప్రత్యామ్నాయం తేవాలి



పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా) నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ 74వ పాలకవర్గ సమావేశం సోమవారం వాడివేడిగా సాగింది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, గిరిజన ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులైన ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు సైతం వైసిపికి చెందినవారు కావడంతో సమావేశంలో అనేక సమస్యలపై తీవ్ర చర్చలు జరిగాయి. ముఖ్యంగా జిఓ–3కి ప్రత్యామ్నాయ జిఓ చట్టబద్ధతకు పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేయాలని, గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు పట్టుబట్టారు. ఈ విషయమై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణిని నిలదీశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య కొంతసేపు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా సభ్యులందరూ నిలబడి మంత్రితో మూకుమ్మడిగా ప్రశ్నించారు. దీనిపై మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలోనే సుప్రీంకోర్టు జిఓ–3ని కొట్టివేస్తే ఎందుకు పట్టించుకోలేదని, జిఓ–3కి ప్రత్యామ్నాయంగా అప్పుడు మీరు ఏం చేశారని తిరిగి ప్రశ్నించారు. ఒక్క డిఎస్సి కూడా నిర్వహించలేకపోయారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అంశాలను ప్రస్తుత సమావేశంలో నిలదీయడంపై మంత్రి మండిపడ్డారు. జిఓ–3కి ప్రత్యామ్నాయంగా వేరే జిఓ తీసుకొచ్చి గిరిజనుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అనంతగిరి సిపిఎం జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలకే వంద శాతం ఉద్యోగాలు కల్పించే జిఓ–3 ప్రయోజనాలను కాపాడుతూ ప్రత్యామ్నాయ జిఓ తీసుకొచ్చి ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్త

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో దళితులకు వైసిపితోనే సామాజిక న్యాయం లభించిందని, కూటమి పాలనలో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, దీనికోసం ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్త వెళ్లాలని వైసిసి కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఎస్‌సి విభాగ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. దీనికి హాజరైన సజ్జల మాట్లాడుతూ గడప గడపకూ వైసిపి వెళ్లి దళితులను ముందుకు నడిపించిందని తెలిపారు. కూటమి నాయకులు గెలిచిన ఏడాదిలోపే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని, రెడ్‌బుక్ పేరుతో అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. దేశం గర్వించే రీతిలో విజయవాడ నడిబడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. నాయకులు సుధాకర్‌బాబు, కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో దళితులను అంటరానివారిగా చూస్తున్నారని, వారిపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు జగన్ అండగా ఉన్నారని పేర్కొన్నారు. విజన్ పేరుతో చంద్రబాబు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. ఎస్‌సిలపై అరాచకాలు జరుగుతుంటే పవన్ నోరెత్తడం లేదని విమర్శించారు. ఎంపి గొల్లబాబూరావు, మాజీ మంత్రి తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగన్ దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. దళితవాడల్లో పార్టీ వ్యవస్థాగత నిర్మాణంపై ఎమ్మెల్సీ మొండితోక



అరుణ్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్తల వెళ్లాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న దోపిడీ, అరాచకాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. దళితులపై జరుగుతున్న దాడులనూ వివరించాలని తెలిపారు. గ్రామస్థాయి నుండి పార్టీలో యువత చైతన్యవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు, కొరుట్ల శ్రీనివాసులు, కైలే అనిల్, జోగారావు, రాజశేఖర్ తదితరులు మాట్లాడారు.

# వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం




చీరాల :నివాస్ న్యూస్ ప్రతినిధి వక్ఫ్ చట్ట సరవణ రాజ్యాంగ విరుద్ధమని, మైనార్టీల హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు కోరారు. స్థానిక ముస్లిం షాది ఖానా ఆవరణలో జమాయత్ ఉలమ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో ముస్లిం సంఘాల పెద్దలు మాట్లాడారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకించారు. వక్ఫ్ చట్ట సవరణ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా మైనారిటీల మతపరమైన హక్కులకు ముప్పు కలిగిస్తుందని పలువురు ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 25న శుక్రవారం జామియత్ ఉలమా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపడుతున్నట్లు ప్రకటించారు. ముస్లిం సంఘాల పెద్దలు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని ప్రపంచానికి చాటిన ప్రజల మధ్య మతోన్మాద పార్టీలు చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీల హక్కులకు దీర్ఘకాలిక ముప్పు తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటుకల్పించడం వల్ల ముస్లిముల మాటకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు. దీని ప్రభావం కేవలం మైనార్టీలపైనే కాదని, భవిష్యత్తులో హిందువులు, క్రైస్తవులపై కూడా పడుతుందని అన్నారు. వేటపాలెం, ఈపురుపాలెం, కొత్తపేట, గంజిపాలెం, చీరాల పరిధిలోని మసీదులకు చెందిన పెద్దలందరూ భారీగా నిరసన శాంతి ర్యాలీ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ హుమయున్ కబీర్, షేక్ అల్లాబక్షు, సౌకత్ అలీ, ముక్తి మహమ్మద్ షఫీ, హబీబుల్లాసాహెబ్, అబ్దుల్ సలీం, కొత్తపేట షేక్ అల్లాబక్షు, షేక్ కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎమ్మార్ కళాశాల విద్యార్థులు ఫేర్వెల్ డే వేడుకలు

విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి మహారాజా ప్రభుత్వ సంస్కృతి కళాశాల, విజయనగరంలో చివరి సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని, వారి జూనియర్లు అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రాచార్యులు డా. జి. జనార్ధన్ నాయుడు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పదవీ విరమణ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్. తిరుపతి నాయుడు విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి, తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి డాక్టర్ తిరుపతి నాయుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, జీవితంలో ప్రాధాన్యతగల అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఇంతేకాకుండా, ఇతర విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేస్తూ, కృషి, నిబద్ధత, నిజాయితీ వంటి విలువలుకి కట్టుబడి తమ జీవితాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇతర అధ్యాపకులు ప్రసంగిస్తూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో ఎల్లప్పుడూ కళాశాల వారికి వెన్నుదన్నుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక




బృందం, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు, జూనియర్లు అందరూ పాల్గన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మెడకు ఉరి వేసుకుని లిటిల్ ఏంజెల్ స్కూల్ కార్మికుల వినూత్న నిరసన

విశాఖ :నివాస్ న్యూస్ ప్రతినిధి నగరంలోని లిటిల్ ఏంజెల్ స్కూల్‌లో అకారణంగా తొలగించిన కార్మికులందరినీ తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రైవేట్ కాలేజెస్ అండ్ స్కూల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మెడకు ఉరి వేసుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. సిఐటియు సీనియర్ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.రాజు మాట్లాడుతూ.. లిటిల్ ఏంజెల్స్ స్కూలులో దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. తొలగించిన వారిని తిరిగి విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం ప్రకారం తొలగించిన కార్మికులందరికీ తగిన నష్టపరిహారం యాజమాన్యం చెల్లించాలన్నారు. స్కూల్ యాజమాన్యం చర్యను కార్మిక శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీంతో స్కూల్ యాజమాన్యానికి లేబర్ కమిషనర్ కార్మికులకు న్యాయం చేయాలని ఆదేశించారని చెప్పారు. లేబర్ కమిషనర్ ఆదేశాలను తక్షణం అమలు చేయాలన్నారు. లేకుంటే ఆందోళనలను ఉధతం చేస్తామని హెచ్చరించారు.

# దివ్యాంగుల క్రీడల్లో యశ్వంత్ కు బంగారు పతకం

విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి దివ్యాంగుల క్రీడా పోటీలలో ఇనుముల.యశ్వంత్ బంగారు పతకం సాధించాడు. విద్యాశాఖ-సమగ్ర శిక్ష ప్రాజెక్టు, రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో హీల్ పారడైజ్ స్కూల్ అగిరిపల్లి, నూజివీడులో రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ -2025 క్రీడా పోటీలు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ప్రజ్ఞా వైకల్యం, ఆటిజం, డౌన్ సింక్రోమ్, మస్తిష్క పక్షవాతం వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జరుగు ఈ పోటీలలో మన జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడా పోటీలలో యశ్వంత్ 50 మీటర్ల క్రిపుల్డ్ వాక్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. యస్వంత్ తెర్లాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా యశ్వంత్ ను జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్య నాయుడు మరియు సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.రామారావు, సెక్టోరియల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ పోటీలలో పాల్గన్న విద్యార్థులకు ఎస్కార్టుగా స్పెషల్ ఎడ్యుకేటర్లు సునీల్, బంగారునాయుడు వ్యవహరిస్తున్నారు.

# క్లోజ్ క్లీవేజ్ షో తో రెచ్చగొడుతున్న లేడీ 'లైగర్'



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొంది గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన లైగర్ సినిమా తో బాలీవుడ్ హాట్ బ్యూటీ అనన్య పాండే తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెల్సిందే. ఆ సినిమా నిరాశ పర్చడంతో అనన్య పాండే యొక్క ఆశలు అడియాశలు అయ్యాయి.మెల్ల మెల్లగా బాలీవుడ్ లో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న అనన్య పాండే సోషల్ మీడియాలో కావాల్సినంత అందాల విందు చేస్తూ అందరిని అలరిస్తోంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి స్కిన్ టోన్ ఈ అమ్మడి సొంతం. అందుకే ఎంతగా స్కిన్ షో చేసినా కూడా అందంగానే ఈ అమ్మడు కనిపిస్తూ ఉంటుంది. సాధారణంగా ముద్దుగుమ్మలు అందాల ప్రదర్శణ శృతి మించి చేస్తే కాస్త ఎబ్బెట్టుగా ఉంటుంది. వల్గర్ గా ఉంది అంటూ కామెంట్స్ వస్తాయి. కానీ అనన్య పాండే విషయంలో మాత్రం అలా ఎప్పుడు జరగలేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. అనన్య పాండే యొక్క అందాల ఆరబోతను అభిమానులు ఎప్పుడు కూడా ఆస్వాదిస్తూనే ఉంటారు. తాజాగా ఈ అమ్మడు క్లోజప్ లో క్లీ వేజ్ షో చేసింది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో చేసిన అనన్య పాండే యొక్క అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క క్లోజప్ క్లీ వేజ్ షోను మీరు ఒక లుక్కేయండి.

# నాని సినిమాల్లో 'హిట్ 3' సరికొత్త రికార్డ్!

మే 1న భారీ స్థాయిలో రిలీజ్‌కాబోతోంది. ఇటీవలే అడ్వాన్స్ బుకింగ్స్‌ని ఓపెన్ చేశారు. ఇప్పటికే యుఎస్‌లో బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ – హిట్: ది థర్డ్ కేస్ .శైలేష్ కొలను రాఫిల్మ్‌గా హైవోల్టేజ్ యాక్షన్ కంటెంట్‌తో నాని సినిమాల్లోనే నెవర్ బిఫోర్ బ్లడ్ షేడ్‌తో తెరకెక్కించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్‌లతో సంచలనం సృష్టిస్తోంది. నాని నెవర్ బిఫోర్ అవతార్‌లో నటించిన ఈ మూవీపై వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్‌కాబోతోంది. ఇటీవలే అడ్వాన్స్ బుకింగ్స్‌ని ఓపెన్ చేశారు. ఇప్పటికే యుఎస్‌లో బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. ఆడియన్స్, నాని ఫ్యాన్స్ టికెట్ బుకింగ్స్ విషయం పోటీపడుతుండటంతో అడ్వాన్స్ ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతోంది. అడ్వాన్స్ టికెట్ సేల్స్ 75కె దాటడం నాని సినిమాల్లో సరికొత్త రికార్డుగా చెబుతున్నారు. సినిమా రిలీజ్‌కు పది రోజుల ముందు అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించడంతో – హిట్ 3 సరికొత్త రికార్డ్‌ని క్రియేట్ చేయడం విశేషం బుకింగ్స్ ప్రారంభించిన పది రోజుల ముందే నాని సినిమా ఈ ఫీట్‌ని సొంతం చేసుకోవడంతో హిట్ 3 ఓపెనింగ్స్ భారీగా ఉండే అవకాశ ఉందని ట్రేడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. అంతే కాకుండా నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లో 75కె




మార్కుని రీచ్ అయినా సినిమాగా హిట్ 3 టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఇదే తరహాలో ఫాస్టెస్ట్ 1 మిలియన్ డాలర్ ప్రీ సెల్స్ రికార్డుని హిట్ 3- సాధించడం ఖాయం అని ఫిల్మ్ వర్గాలు అంటున్నాయి. ఇదే ప్రత్యక్ష సాక్ష్యం ఇదే నిజమైతే ఓవర్సీస్‌లో నాని కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్‌ని ఈ సినిమాతో రాబట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దసరా తో టైర్ టు హీరోల్లో బిగ్గెస్ట్ స్టార్‌గా నిలిచిన నాని హిట్ 3 తో మరో రికార్డుని సాధించడం ఇక నల్లేరు మీద నడకే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీని ఓవర్సీస్ రైట్స్‌ని భారీ మొత్తానికి అమ్మేశారు. బ్రేక్ ఈవెన్‌ని సాధించాలంటే 2 మిలియన్ డాలర్‌ని సాధించాలి. హిట్ 3పై ఉన్న క్రేజ్ ప్రకారం నానికిది చాలా ఈజీగా కనిపిస్తోంది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న ఈ సినిమా నాని కెరీర్‌లో తిరుగులేని రికార్డుల్ని క్రియేట్ చేయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# 'రామాయణ' కోసం సెంటిమెంట్ ఫాలోఅవుతున్న యష్

చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారు. చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారు. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి నియమనిబంధనలు పాటించడం ఆనవాయితీగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సెంటిమెంట్‌ని కొంత మంది పాటిస్తున్నా కొంత మంది మాత్రం పాటించిన దాఖలాలు మనం ఎక్కడా చూడలేదు. అయితే తొలి సారి రావణుడి పాత్ర కోసం కన్నడ స్టార్ యష్ ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. కేజీఎఫ్ సిరీస్ సినిమాలతో దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్న క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చంతో చూసేలా చేసిన యష్ మరోసారి అదే ప్రయత్నం చేస్తున్నారు. కేజీఎఫ్ చాప్టర్ 2 తరువాత యష్ ఏ సినిమాతో ప్రేక్షకుల ముందెఉకు రాబోతున్నాడు? మళ్లీ కేజీఎఫ్ చాప్టర్ 3 తోనే ప్రేక్షకుల్ని పలకరిస్తాడా? అనే చర్చ జరిగింది. అయితే ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో టాక్సిక్ మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు. ఇదే ప్రత్యక్ష సాక్ష్యం అదే ఇప్పటి వరకు ఎన్నో సార్లు ఎంతో మంది ప్రముఖ నటీనటులు నటించిన కథని నేటి సాంకేతికతను జోడించి హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు.

## నివాస్ న్యూస్ సినిమా



మీనాక్షిచౌదరి హాట్ ఇన్ బ్యాక్